www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 28 ఆగస్టు 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

ప్రయాణికుల కోసం బస్ షెల్టర్ ఏర్పాటు

ప్రజాశక్తి-మండపేట

ప్రయాణికుల సౌకర్యార్థం పట్టణ పరిధిలో రామచంద్రపురం రోడ్డులో ఒకటవ వార్డు వీరభద్రపురంలో కాలువ చెంతనే నిర్మించిన బస్ షెల్టర్ ను ఆదివారం సాయంత్రం మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణితో కలిసి ఎంఎల్ఎ తోట త్రిమూర్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎంఎల్సి తోట తదితరులు

రైతు ప్రయోజనాల కోసం 'ఈ-క్రాప్'

- జిల్లాలో 1.54 లక్షల ఎకరాల్లో వరి నాట్లు పూర్తి
- ఇప్పటి వరకు 28,350 ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు
- వ్యవసాయ శాఖ జిల్లా అధికారి బోసుబాబు

ఈ క్రాప్ నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసుబాబు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రయోజనాలను కాపాడే దిశగా ఖరీఫ్, రబీ పంటలను ఈ-క్రాప్ బుకింగ్ కార్యక్రమం ప్రవేశపెట్టిందని జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసుబాబు పేర్కొన్నారు. ఆయన 'ప్రజాశక్తి'తో జిల్లావ్యాప్తంగా 1.70 లక్షల ఎకరాల్లో వరినాట్లు లక్ష్యంగా కాగా ఇప్పటివరకు 1.54 లక్షల ఎకరాల్లో వరినాట్లు పూర్తయినట్లు ఆయన తెలిపారు. ఈ నెలాఖరుకు మరో రెండు నుంచి మూడు వేల ఎకరాల్లో మాత్రమే నాట్లు పూర్తవుతాయని, ఆ తర్వాత నాట్లు పడే అవకాశం లేదన్నారు. ఖరీఫ్ 2023 సీజన్ సంబంధించి ఇ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా రైతులు చేయాలనీ, ఈ- క్రాప్ కార్యక్రమంలో రైతులు వేసిన పంటలను నమోదు పక్కాగా ఖచ్చితత్వంలో నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు.నూతన విధానంతో ఈ పంట నమోదును ప్రవేశపెట్టారన్నారు. సంబంధిత సర్వే నెంబరును జియోకార్డినేట్స్ గుర్తిస్తాయి. భూమి గల రైతు తప్పనిసరిగా తను పండించిన పంట వద్ద ఉంటేనే ఈ-పంట నమోదు జరుగుతుందన్నారు. నూతన విధానంలో ఇప్పటివరకు పంట చేనుకు, రైతుకు పది మీటర్ల దూరం వరకు ఉన్న చేలను మాత్రమే జియోకార్డినేట్స్ గుర్తించేవి. క్షేత్రస్థాయిలో ఇబ్బందుల దష్ట్యా ఆ దూరాన్ని 200 మీటర్ల వరకు పెంచారన్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు 28,350 ఎకరాల్లో ఈ పంట నమోదు జరిగిందన్నారు. సెప్టెంబరు 15 కల్లా ఈ-పంట నమోదు పూర్తిచేసి అనంతరం గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి రైతుల జాబితా ప్రకటిస్తామన్నారు. అభ్యంతరాలు ఉన్న రైతులు సిబ్బంది దష్టికి తీసుకువస్తే పరిశీలన చేస్తారన్నారు. సెప్టెంబరు నెలాఖరుకు ఈ పంట నమోదు తుది జాబితాను ప్రకటిస్తామన్నారు. వ్యవసాయ ప్రణాళిక ఇన్ పుట్ సబ్సిడీ రుణ ప్రణాళిక వంటి వాటితో పాటు వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ పంట నష్టాల తాలూకు ఇన్ పుట్ సబ్సిడీ పెట్టుబడి రాయితీ పంటలబీమా పథకం తదితర కార్యక్రమాలకు ఈ-క్రాప్ లో నమోదు సమాచారం చాలా ముఖ్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమాన్ని అత్యంత జాగ్రత్తతో తప్పులకు ఆస్కారం లేకుండా నమోదు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సాగు దారు రైతు యొక్క ఆధార్ నంబర్ నమోదు, సర్వే నంబర్ యొక్క జియో కోఆర్డినేట్ ఉంటాయని కనుక నమోదు ప్రక్రియ తప్పని సరిగా పంట వేసిన క్షేత్రం నుంచి మాత్రమే నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.నమోదు ప్రక్రియ లో రైతు సాగు చేస్తున్న పంట వివరాలు నమోదు చేయవలసిన ఉంటుందన్నారు. సాగు దారు సాగు చేయు అన్ని పంటల వివరాలు ఈ-క్రాప్ లో నమోదు చేయవలసి ఉంటుందన్నారు. వ్యవసాయ ఉద్యానవన అంతర పంటలు నమోదు చేయునపుడు అంతర పంటలు వేసిన పంటలు నిష్పత్తి క్రమంలోనే పంట పేరు నమోదు చేయాలన్నారు. ఉద్యాన పంటల నందు అంతర పంటలుగా ఉంటే వేసిన రెండు పంటలకు పూర్తి విస్తీర్ణం నమోదు చేయాలన్నారు. ఒక రైతు ఒకే సర్వే నెంబర్లో ఉన్న విస్తీర్ణంలో మొత్తంలో ఒకటి కంటే ఎక్కువ పంటలు వేసినప్పుడు యాడ్ క్రాప్ ఆప్షన్ నందు వేసిన పంటల విస్తీర్ణం ప్రకారం విడివిడిగా నమోదు చేసి విడివిడిగా ఫోటో అప్లోడ్ చేసే ఆప్షన్ ఉందన్నారు. వెబ్ లాండ్ లోగాని, సిసిఆర్సిలో గాని రైతు పేరు లేకుండా ఉండి పంట నమోదు ప్రక్రియలో రైతు వచ్చినప్పుడు పూర్తి ఆధారాలను పరిశీలించి తప్తి చెందిన తర్వాత యాడ్ ఫార్మర్ ఆప్షన్లు నమోదు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ కమిషనర్ సూచించిన అన్ని అంశాలపై సిబ్బంది ప్రత్యేక దష్టిని సారించి అన్ని విధాలుగా రైతులకు మేలు చేకూర్చే దిశగా అడుగులు వేయా లని ఆయన సూచించారు. ఈ క్రాప్ బుకింగ్ అనేది సున్నితమైన అంశమని సూపర్వైజర్ ఈ చెక్కు అనేది తప్పని సరిగా ఉండాలని సామాజిక తనిఖీ పారదర్శకంగా ఉండేందుకు వీలుగా నివేదిక రూపకల్పన జరగాలన్నారు. ప్రతి దశలో పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు.

వివరాలు తప్పనిసరిగా నమోదుచేసుకోవాలి

రైతులు ఈ-క్రాప్ నమోదు చేసుకోవడం వలన పలు ఉపయోగాలు ఉన్నాయి. తుఫానులు ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో పంట నష్టం జరిగినప్పుడు రైతు నష్టపోకుండా ప్రభుత్వాలు చెల్లించే ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ డామేజ్ ఇన్సూరెన్స్ వంటివి రైతులకు అందజేయాలంటే మరియు తదితర ప్రభుత్వ పథకాలు అందుకోవాలంటే ఈ క్రాప్ లో రైతు తన పొలం వివరాలు తప్పనిసరిగా నమోదు చేయించుకుని ఉండాలి.

-ఎ. వెంకటేశ్వరరావు,రైతు, ఇసుకపూడి అంబాజీపేట మండలం

ప్రభుత్వ సహాయం నేరుగా కౌలు రైతుకి

నేను రెండు ఎకరాలు కౌలుకు తీసుకున్నా. వ్యవసాయ అధికారులు వచ్చి ఈ క్రాప్ బుకింగ్ అని పంట వివరాలను నమోదు చేశారు. ఈ క్రాప్ నమోదుతో పలు ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. పథకాలు అందుకోవాలంటే ఈ-క్రాప్లో రైతు తన పొలం వివరాలు నమోదు చేయించుకుని ఉండాలని, పంట నష్టం సంభవించినప్పుడు ప్రభుత్వం అందించే సాయం ఈ క్రాప్ నమోదు వల్ల నేరుగా కౌలు రైతుకు అందుతుందని తెలిపారు.

-ఆర్.వెంకటరత్నం, కౌలురైతు, అయినవిల్లి మండలం

ఫిర్యాదులను సత్వరమే విచారించాలి

జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి శ్రీధర్

ప్రజాశక్తి-అమలాపురం

ప్రభుత్వము ఏర్పాటు చేసిన జగన్నకు చెబుదాం లో వచ్చే ఫిర్యాదులపై సత్వరమే విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్ తెలిపారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్ జిల్లా పోలీసు అధికారులతో క్రైమ్ మీటింగ్(నేర సమీక్ష సమావేశము)ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించినారు.ఈ క్రైమ్ మీటింగ్లో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ కేసులు, ఎన్డిపిఎస్ కేసులు, నాన్ గ్రేవ్ కేసులపై రివ్యూ చేసి, పెండింగ్లో ఉన్న అన్ని కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి, కోర్టులలో నిందితులకు శిక్ష పడేటట్లు చూడాలని ఆదేశించారు. కోర్టుల్లో పెండింగ్లో ఉన్న తీవ్ర నేరాల్లో, సాక్ష్యులను సక్రమముగా కోర్టులకు హాజరుపర్చి త్వరితగతిన విచారణ చేయించి, శిక్షలు పడేటట్లు చూడాలని తెలిపారు. గంజాయి, అక్రమ మద్యం ల రవాణా నివారణకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని తగు సూచనలు చేసినారు. మహిళలపై జరుగుతున్న నేరాల గురించి, దిశా యాప్ గురించి, మహిళా పోలీస్ ల ద్వారా విస్తతముగా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్స్టేషన్ పరిధిలో నివసిస్తున్న హిస్టరీ షీట్లు కలిగిన వారి నడవడిక, చేస్తున్న వత్తులు, నేర చరిత్ర గురించి విచారణ చేస్తూ సక్రమంగా జీవించే విధంగా కౌన్సిలింగ్ లు ఇవ్వాలని, నేర ప్రవత్తి విడవకుంటే కఠిన చర్యలు తీసుకోవాలని కింది సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పూట అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ కొరకు సిబ్బందితో గస్తీ నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. రాబోయే వినాయక నవరాత్రీ ఉత్సవాల విషయమై ముందుగానే సమాచారం సేకరించి, వినాయక పందిళ్ల నిర్వహణ కమిటీలతో ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేసి ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్ ఆదేశాలతో అధికారులు జిల్లాలో ఒక్కసారిగా తనిఖీలు చేపట్టారు. అమలాపురం పట్టణంలో శనివారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జిల్లాలో పలుచోట్ల ఎస్పి శ్రీధర్ ఆకస్మికంగా పర్యటించారు. వివిధ ప్రాంతాల్లో రాత్రి గస్తీ, వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనదారులకు రహదారి భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు ఈ-చలనాలు విధించారు.అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో రాత్రి పూట అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ కొరకు సిబ్బందితో గస్తీ నిర్వహించారు. రహదారి ప్రమాదాలు నివారణ డ్రంక్ అండ్ డ్రైవ్, రాత్రిపూట వాహనదారులకు ఫేస్ వాష్ కార్యక్రమాన్ని చేపట్టారు. బస్టాండ్లు, వివిధ లాడ్జీల్లో అనుమానాస్పద వ్యక్తులను గురించి, నేరస్థుల గురించి తనిఖీలు నిర్వహించారు. వాహనాల్లో గంజాయి, సారా, ఎపి ప్రభుత్వం నిషేధించిన గుట్కా, ఖైనీ పదార్థాలు అక్రమ రవాణా జరగకుండా నేషనల్ హైవే, స్టేట్ హైవే ఇతర మార్గాల్లో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్ పాటు అమలాపురం డిఎస్పి ఎం.అంబికా ప్రసాద్, రామచంద్రాపురం డిఎస్పి టిఎస్ఆర్కె.ప్రసాద్ పర్యవేక్షణలో జిల్లాలోని సిఐలు ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి సమర్పించిన స్వర్ణ మకర తోరణం

'మాణిక్యాంబ'కు స్వర్ణ మకర తోరణం బహూకరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రసిద్ధిగాంచిన పంచారామ పుణ్యక్షేత్రం ద్రాక్షారామ భీమేశ్వర స్వామి దేవస్థానంలో గల మాణిక్యాంబ అమ్మవారికి నూతన స్వర్ణ మకర తోరణాన్ని కార్యనిర్వాహణాధికారి తారకేశ్వరరావుకు ను దాత పంపన లక్ష్మణ్ కుమార్ అందజేశారు. దీనిని రూ.12 లక్షల వ్యయంతో స్వర్ణ కారులు, కర్నూలు జిల్లా ఆదోని కి చెందిన మురళి తయారు చేశారని దాత తెలిపారు.

మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చరణల మధ్య రుత్వికులు చే సంప్రోక్షణ అనంతరం మాణిక్యాంబ అమ్మవారికి స్వర్ణ మకరతోరణాన్ని అలంకరించారు. కార్యక్రమంలో దాత స్వర్ణకారులు, భక్తులు అర్చకులు, వేదపండితులు అభిషేక పురోహితులు చండీహోమదారులు, మద్దిరాల రఘునందన్, ఖల్లేపల్లి విశ్వప్రకాష్, ఆలయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఇస్రో శాస్త్రవేత్తల కృషి అభినందనీయం

జన విజ్ఞాన వేదిక నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-అమలాపురం

చంద్రయాన్-3 విజయం ద్వారా చంద్రుని దక్షిణ ధృవంపై అడ్డుగా వచ్చిన మొట్టమొదటి దేశంగా భారత్ ఆవిర్భవించిందనీ,ఈ అద్భుత సాంకేతిక విజయాన్ని సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందిస్తున్నామని జనవిజ్ఞాన వేదిక కోనసీమ జిల్లా మహాసభ తీర్మానించింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీయు జిల్లా జనవిజ్ఞాన వేదిక (జెవివి) మహాసభ ఆదివారం స్థానిక యుటిఎఫ్ హోమ్లో జరిగింది. ఈ సమావేశానికి జెవివి జిల్లా అధ్యక్షులు జనపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చెలికాని స్టాలిన్, మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చల్లా రవికుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఇస్రో విజయం దేశవ్యాప్తంగా ప్రజల్లో, విద్యార్థుల్లో ఎంతో ఆసక్తిని కలిగించిందని, ఈ విజయం స్ఫూర్తి తో సమాజంలో శాస్త్రీయ ధృకృథం పెంపొందించేలా జెవివి కృషి చేస్తుందని వారు తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షులు ఇఆర్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, విక్రమ్ లాండర్ సేఫ్ లాండింగ్ తర్వాత ప్రగ్యాన్ రోవర్ చంద్రుని మీద తిరుగాడుతూ అక్కడ ఎన్నో శాస్త్రీయమైన అన్వేషణ కొనసాగిస్తుందని అన్నారు. చంద్రునిపై వాతావరణం, నేల స్వభావం, ఖనిజాలు, నీటిజాడలను కనుగొనడం వంటి ప్రయోగాలు మానవాళికి ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతరం జన విజ్ఞాన వేదిక జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ చెలికాని స్టాలిన్, డా.చల్లా రవికుమార్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇఆర్.సుబ్రహ్మణ్యం ప్రధాన కార్యదర్శిగా ఎండి బాజా మొహినిద్దీన్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ. జనపల్లి సత్యనారాయణ, కోలా వెంకటేశరావు కార్యదర్శిగా ఈశ్వరరావు, ప్రసాద్ కోశాధికారిగా త్రినాధరావు సమతా కన్వీనర్ గా కళ్యాణి లు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు.

'వాడపల్లి' యాత్రికులకు కానరాని భద్రత

- శనివారం ప్రదక్షిణలు చేసే సమయంలో చోరీలకు పాల్పడుతున్న ఆగంతకులు
- పట్టించుకున్న వారే లేరంటున్నయాత్రికులు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం వచ్చిందంటే చాలు స్వామివారిని 60 వేలు పై పడే యాత్రికులు దర్శించుకుంటారు దీనికి తోడు ఏడు వారాల నోము నోచేవారు ఏడు ప్రదర్శనలు చేసి అనంతరం స్వామివారిని దర్శించుకుంటారు గతంలో ప్రదక్షిణలు ఆలయ ప్రాంగణంలో చేసుకునేవారు. ఆలయ అభివృద్ధి పేరుతో ప్రదక్షిణలను నిలుపుదల చేయడంతో ఆలయ బయట వీధులలో ప్రదర్శనలకు చేస్తున్నారు. దీంతో ఇది అదనుగా దొంగలు యాత్రికులలో కలిసిపోయి వారితో ప్రదక్షిణలు చేస్తూ రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశంలో బ్యాగులు, సెల్ ఫోన్లు ఒంటిపై ఉన్న బంగారాలను దోచేస్తున్నారు. శనివారం వచ్చిందంటే పదుల సంఖ్యలో బ్యాగులను గుర్తు తెలియని ఆగంతకులు దోచేస్తున్నారు. దీని నియంత్రించవలసిన ఆలయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆలయానికి వచ్చే పలువురు యాత్రికులు ఆరోపిస్తున్నారు.

పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలం రేలంగి గ్రామానికి చెందిన దార్లలంక సూర్యకుమారి తన భర్త కుమార్తెతో ప్రదక్షిణ చేస్తుండగా తన సెల్ ఫోన్ దొంగిలించారు. వెంటనే సమాచార కేంద్రానికి వచ్చి సెల్ఫోన్ పోయింది. మైక్ లో చెప్పాలంటూ పదేపదే చెప్పిన పట్టించుకోలేదంటూ ఆత్రేయపురం పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేశారు గతంలో పోలీసు బందోబస్తు ప్రతిష్టంగా చేపట్టేవారు. కానీ ఇప్పుడు ఆలయ అధికారులు ప్రైవేట్ సంస్థ బౌన్సర్లను ఏర్పాటు చేసుకుని వారందరినీ క్యూ లైన్ వద్ద ఉంచడంతో బయట ప్రదర్శన చేసే యాత్రికులకు భద్రత లేకుండా పోతుంది గుర్తుతెలియని ఆగంతకులు ఇదే అదునుగా రద్దీ ప్రదేశంలో దొంగతనాలు పాల్పడుతున్నారు. దీంతో తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రంలో వచ్చే యాత్రికులు స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయలేక తిరుగు ప్రయాణంలో రైలు మిస్ అవుతారని వెను తిరుగుతున్నారు.

కానరాని సిసి కెమెరాలు

ఆలయం బయట ప్రదక్షిణలు చేసే ప్రదేశంలో సిసి కెమెరాలు లేకపోవడం.. ఉన్నా సరిగ్గా పనిచేయకపోవడం, అధికారులు మరియు ఆలయ చైర్మన్ ధర్మకర్త మండలి సభ్యులు యాత్రికులపై దృష్టి సారించకపోవడంతోనే భద్రత కరువుతుందని యాత్రికులు ఆరోపిస్తున్నారు. ఆలయానికి వచ్చే ఆదాయంపై దృష్టి సారిస్తున్నారు తప్ప యాత్రికులకు కల్పించవలసిన సౌకర్యాలపై దృష్టి సారించకపోవడంతో తమ విలువైన వస్తువులను పోగొట్టుకుంటున్నామని, ఆలయ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు

పట్టించుకోని పోలీసు యంత్రాంగం

యాత్రికులు తమ విలువైన వస్తువులు పోగొట్టుకుంటున్న వారి మొర వినే నాథుడే కరువయ్యాడు అభివృద్ధి చెందిన ఈ ఆలయానికి పోలీస్అవుట్ పోస్ట్ లేకపోవడం పలువురు యాత్రికులు ప్రశ్నిస్తున్నారు తమ విలువైన వస్తువులు పోతుంటే ఆలయంలో సమాచార కేంద్రం వద్దకు వెళ్లి చెబుతుంటే పోలీసులు ఫిర్యాదు చేయండి అని చెబుతున్నారు. ఆత్రేయపురం స్టేషన్ కి వెళుతుంటే ఎస్ఐ వస్తారు కాసేపు ఉండండి అని చెబుతున్నారు. గంటలు తరబడి ఎస్ఐ కోసం వేచి ఉండవలసిన పరిస్థితి. ఎస్ఐ వస్తేనే కంప్లైంట్ తీసుకుంటారని యాత్రికులు పేర్కొంటున్నారు

ప్రదక్షిణ సమయంలో సెల్ఫోన్ పోయింది

ప్రదక్షిణ చేస్తున్న సమయంలో సెల్ ఫోన్ పోయింది. వెంటనే ఆలయ ప్రాంగణంలో ఉన్న సమాచార కేంద్రానికి వెళ్లి ఫోన్ పోయింది అని పదే పదే చెప్పినా మైకు లో చెప్పలేదు. పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయమన్నారు

-డి.సూర్య కుమారి, రేలంగి, పశ్చిమగోదావరి జిల్లా

ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ను సత్కరిస్తున్న ఎంపీ చింతా అనురాధ,నాయకులు

సతీష్కు పలువురి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అమలాపురం, ఉప్పలగుప్తం

టిటిడి సభ్యులు జిల్లా వైసిపి అధ్యక్షులు, ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్కు అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, నాయకులు జున్నూరి బాబీ, అంబికా శ్రీను, అడపా శ్రీను తదితరులు ఆదివారం ఆయన స్వగహంలో కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అమలాపురం వెంకటేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమితులైన పొన్నాడ వెంకటసతీష్కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వెంకటేశ్వరస్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు సతీష్ కుమార్ ను కలిసినవారిలో పట్టణ వైసిపి యువత అధ్యక్షులు దూడలఫణి, ట్రస్ట్ బోర్డు సభ్యులు నడింపల్లి వర్మ, సంసాని అబ్బు, కుసుమ శ్రీను, ముంగర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఎంపీ టిక్కెట్ కోసం జడ్పిటిసి సభ్యుని వినతి

ఉప్పలగుప్తం ముమ్మిడివరం ఎమ్ఎల్ఎ,వైసిపి జిల్లా అధ్యక్షులు పొన్నాడ సతీష్ కుమార్ ను ఆదివారం జెడ్పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు మర్యాదపూర్వకంగా కలిశారు.పార్టీ ఉన్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తనకు రానున్న సాధారణ ఎన్నికల్లో అమలాపురం ఎంపీ అభ్యర్థిగా టికెట్ కేటాయించేందుకు పార్టీ అధిష్టానానికి సిఫార్సు చేయవలసిందిగా పొన్నాడను సంపదరావు కోరి బయోడేటాను అందజేశారు. 2019 సాధారణ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన తాను పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్నానని ఈ సందర్భంగా సంపదరావు తెలిపారు.

ఘనంగా చంద్రమౌళి పుట్టినరోజు

శుభాకాంక్షలు తెలుపుతున్న బుల్లియ్య, తుక్కియ్య

ప్రజాశక్తి-అంబాజీపేట

టిడిపి రాష్ట్ర కార్యదర్శి, పాలకొల్లు నియోజకవర్గం పరిశీలకులు పెచ్చెట్టి చంద్ర మౌళి పుట్టినరోజును ఆ పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య, రాష్ట్ర ఎంబిసి సభ్యులు యడ్లపల్లి తుక్కియ్య ఆద్వర్యంలో కేకును కట్ చేయించి పూలదండలు వేసి శాలువాతో చంద్రమౌళిని ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. **అమలాపురం రూరల్** బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి పుట్టినరోజును ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమలాపురం రూరల్ మండలం పేరూరులో చంద్రమౌళి స్వగహం లో మాజీ జెడ్పిటిసి సభ్యుడు జెవి.బాబ్జి, టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, సర్పంచ్ పెదిరెడ్డి రాము, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మంద ఫణి కుమార్ తదితరులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు యథావిధిగా 'స్పందన'

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం స్థానిక కలెక్టరేట్లో స్పందన హాల్లో ఈనెల 28 వ తేదీ సోమవారం యథావిధిగా నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆది వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాస్థాయి సమస్యలను జిల్లా యంత్రాంగం, దష్టికి తీసుకొ ని వచ్చి తగు పరిష్కార మార్గాలు కోరాలని ఆయన ఆ ప్రకటనలో అర్జీదారులకు విజ్ఞప్తి చేశారు .

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

టెన్నికాయిట్ వరల్డ్ చాంపియన్షిప్నకు ఎంపిక

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మారేడుబాక రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ప్రథమ సంవత్సరం చదువుతున్న రామారావు, వినయ్ లు సౌత్ ఆఫ్రికాలో జరగబోయే టెన్నీకాయిట్ వరల్డ్ చాంపియన్షిప్నకు ఎంపిక కావడం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా.టికెవి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం అధ్యాపకులు, అధ్యాపకేతారా సిబ్బంది ఇండియా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యార్థులను అభినందించారు

విద్యుత్ సర్వీస్కు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

ప్రజాశక్తి-మండపేట

విద్యుత్ సర్వీసు కు ఆధార అనుసంధానం తప్పనిసరిగా చేసుకోవాలని విద్యుత్ శాఖ రామచంద్రపురం డివిజన్ ఇఇ ఎం.విజయనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎపిఇపిడిసిఎల్ సైట్, విద్యుత్ ఉద్యోగులు, డివిజన్ పరిధిలోని బిల్ చెల్లిం పులు, రెవెన్యూ, ఏఈ కార్యాలయాల్లోను ఆధార అనుసంధానం కోసం సంప్రదించవచ్చన్నారు .

దాతలకు చిత్రపటాన్ని అందజేస్తున్న అర్చకులు

'అయినవిల్లి'లో నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని ఆదివారం హైదరాబాద్ మల్కాజ్ గిరికి చెందిన వడ్లమాని వెంకటరామశాస్త్రి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించికుని విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన నిధికి రూ.1,25,000 విరాళం ఇచ్చినట్లు ఆలయ ఇఓ సతీష్ రాజు తెలిపారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటం బహూకరించారు.

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని వెలిచేరు గ్రామ శివారులో ఆదివారం పేకాట శిబిరంపై ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ దాడి చేశారు. పేకాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.4,400, స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం తుమ్మలపల్లి సెంటర్ వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులది అల్లవరం మండలం గుండేపూడి, కొమరగిరిపట్టణానికి చెందిన వడ్రంగి మేస్త్రిలుగా స్థానికులు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-కడియం

మండలంలోని వేమగిరి జాతీయ రహదారిలో రత్న ప్లాస్టిక్స్ ఫ్యాక్టరీ సమీపాన ఖాళీ స్థలంలో గుర్తు తెలియని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్టు సిఐ పివిజి.తిలక్ తెలిపారు. సుమారు 50 నుంచి 60 ఏళ్ల వయస్సు ఉంటుందని, తల, నుదురు, కళ్లపై గాయాలు ఉన్నాయని, పక్కనే రక్తపు మరకలతో రాయి ఉందని సిఐ తెలిపారు. స్థానిక విఆర్ఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సిఐ తెలిపారు.

పుస్తకాలు చదువుతున్న బాలలు

పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుతాం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద్ పార్కులోని గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో ఆదివారం పాఠశాల విద్యార్థులతో చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వారితో అక్బర్ బీర్బల్ కథలు, జాతక కథలు, వేమన శతకం, బొమ్మల రామాయణం, అరేబియన్ నైట్స్ తదితర కథలను లైబ్రేరియన్ శ్రీనివాసరావు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ మాట్లాడుతూ గ్రంథాలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే చదవటం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులకు కథలు చదవడంలో పోటీలు నిర్వహించారు. వారికి బహుమతులు ఇచ్చి పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

2, 3న విజయవాడలో జాబ్ మేళా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

భారత చైతన్య యువజన పార్టీ (బిసివైపి) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2, 3 తేదీల్లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించి వివరాలను కాకినాడ నగరంలో ఆదివారం బిసి నాయకులు కుండల సాయి కుమార్ యాదవ్, చొల్లంగి వేణుగోపాల్, గంపల రాజు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గుంటూరు – విజయవాడ జాతీయ రహదారి మంగళగిరిలోని డిజిపి కార్యాలయం ఎదురుగా ఉన్న హ్యాపీ రిసార్ట్‌లో ఉదయం 9 గంటల నుంచి మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడులకు చెందిన సుమారు 500 కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటాయన్నారు. సుమారు 50 వేల మంది నిరుద్యోగులు వారి అర్హతలను బట్టి ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. జాబ్ మేళాకు హాజరైన వారికి ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు.

పూర్వ విద్యార్థుల సమావేశం

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-కోటనందూరు

శ్రీ రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1995–99 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం శ్రీ తలుపులమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. సుమారు 25 సంవత్సరాలు క్రితం శ్రీ రాజా ప్రభుత్వ పాఠశాలలో చేరి ఇంటర్మీడియట్ వరకు అదే ప్రాంగణంలో ఉపాధ్యాయుల సూచనలు సలహాలతో ముందుకు సాగారు. పూర్వ విద్యార్థులుగా తమ పాఠశాలకు తప్పకుండా తమ సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని పాఠశాల విద్యార్థులతో కలిసి సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పప్పు సుమన్, పోల్రాజు, ప్రగడ ప్రకాష్, నాయుడు, బొదపాటి శ్రీను, ప్రవీణ్, విస్వరాజ్ అల్లు, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మహిళలకు అనూస్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలం ర్యాలి గ్రామంలో స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు బ్యూటీ పార్లర్, కుట్టు మిషన్, సారీ పెయింటింగ్, కంప్యూటర్ వంటి స్కిల్ డెవలప్మెంట్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ దొమ్మేటి శారదా లక్ష్మీ కుమారి ఈ శిక్షణ తరగతులను ఆదివారం ప్రారంభించి మహిళలకు వివిధ అంశాలలో శిక్షణ ఇచ్చారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో శ్యామ్ జాదూగర్ మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అను స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు అన్నపూర్ణ తెలిపారు.

పారదర్శకంగా పథకాల అమలుకు కృషి

డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి

ముఖా-ముఖి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింట్లో అర్హులైన వారందరికీ అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఎ) పీడీ కె.శ్రీరమణి అన్నారు. పింఛన్లు పంపిణీ, స్త్రీ స్వయం సహాయ బృందాల ఏర్పాటుకి ప్రోత్సాహం, వాటి పనుల అనుసంధానం, ప్రపంచ బ్యాంకు సహాయంతో పేదరిక నిర్మూలనా పథకం నిర్వహణ వంటి ముఖ్యమైన పనులను నిర్వహిస్తున్నామన్నారు. పథకాలన్నీ లబ్ధిదారులకు పారదర్శకంగా, సకాలంలో అందజేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.

పింఛను పథకం ఎలా అమలవుతోంది.?

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పింఛను పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాం. పింఛన్లు పంపిణీలో ప్రతి నెలా మొదటి స్థానంలో ఉంటున్నాం. కాకినాడ జిల్లావ్యాప్తంగా అత్యధికంగా 2,72,056 మందికి రూ.74.86 కోట్లు నెలవారీగా అందజేస్తున్నాం. ఒకటో తేదీకే పింఛన్లు అందజేయాలన్న లక్ష్యంతో నెలాఖరుకు బ్యాంకుల్లో నగదు జమ అయ్యేలా డిపాజిట్ చేస్తున్నాం.

దరఖాస్తు చేసుకున్న ఎన్ని రోజుల్లో పింఛను ఇస్తున్నారు.?

పింఛను కోసం దరఖాస్తు చేసుకున్న 21 రోజులకే మంజూరు చేస్తున్నాం. ఒకవేళ తగిన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం, వయసు సరిపోకపోవడం వంటి దరఖాస్తులను తిరస్కరిస్తూనే తగిన వివరణ ఇస్తున్నాం. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర అర్హులు సంబంధిత సచివాలయం నుంచే దరఖాస్తు చేసుకోవచ్చు. పెండింగ్‌లో ఉన్న పింఛన్ల పునరుద్ధరణపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. వివిధ కారణాలతో కొన్ని పింఛన్లు పెండింగ్‌లో ఉన్నాయి.

వైఎస్ఆర్ ఆసరా పథకం ఎన్ని సంఘాలకు ఎంత మొత్తం చెల్లించారు.

జిల్లావ్యాప్తంగా 29,359 వేల సంఘాలకు మంజూరు అయ్యాయి. మూడో విడతగా రూ.241.22 కోట్లు చెల్లించాం. మరో విడత ఆయా సంఘ సభ్యుల ఖాతాల్లో నేరుగా నగదు జమ కానుంది. 2019 ఏప్రిల్ 11 నాటికి బ్యాంకుకు చెల్లించిన రుణం మొత్తాన్ని ఇలా నాలుగు విడతల్లో ప్రభుత్వం చెల్లిస్తోంది.

జగనన్న తోడు పథకం ఎలా అమలవుతోంది.

సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన ఈ పథకం అనేకమందికి చాలా ఉపయోగపడుతుంది. చిరువ్యాపారం, గ్రామీణ సంప్రదాయ వృత్తులు చేసుకునేందుకు సున్నా వడ్డీకే రూ.10 వేలు మంజూరు చేస్తున్నాం. స్వయం ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఈ పథకానికి 18 ఏళ్లు నిండినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర పథకాలతో లింకంటూ ఏమీ లేదు. జిల్లాలో తొలి విడతలో 40,642 మందికి ఈ పథకంలో బ్యాంకు ద్వారా ఇప్పటి వరకు రుణాలు అందజేసాం. స్త్రీ నిధి ద్వారా 22,024 రుణాలు పంపిణీ చేసాం.

వైఎస్ఆర్ బీమా వల్ల ప్రయోజనమేంటి..

18 నుంచి 70 ఏళ్లలోపుగల స్త్రీ, పురుషులకు ఈ పథకం వర్తిస్తుంది. ప్రస్తుతం గ్రామ సచివాలయ వాలంటీర్ల ద్వారా నమోదవుతోంది. బీమా ప్రీమియం పూర్తిగా ప్రభుత్వమే భరిస్తోంది. వివరాలిచ్చి నమోదు కావడమే లబ్ధిదారుని వంతు. 50 ఏళ్లలోపు గలవారు సహజంగా మరణిస్తే రూ.2 లక్షలు, ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతే రూ.5 లక్షల చొప్పున అందుతుంది. 51 ఏళ్లు పైబడి 70 ఏళ్ల లోపుగల వారు సహజంగా మరణిస్తే ఏమీ రాదు. ప్రమాదంలో మరణిస్తే రూ.3 లక్షలు అందుతుంది.

డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యం ఎంత వరకు వచ్చింది.

ఈ ఆర్థిక సంవత్సరం 2022–2023కు గాను సెర్ప్ వారు జిల్లాలో 25,869 సంఘాలకు రూ.1004.81 కోట్లు లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటివరకు (జూన్ 2023 నాటికి) సాధించిన ప్రగతి 423 సంఘాలకు రూ.42 65 కోట్లు బ్యాంక్ లింకేజి రుణాలు ఇప్పించి 4.25 శాతం ప్రగతి సాధించాం.

వైఎస్ఆర్ కళ్యాణమస్తు ఎలా అమలవుతుంది.?

ఏపి ప్రభుత్వం పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, విభిన్న ప్రతిభావంతులు, భవన నిర్మాణ కార్మికులకు పిల్లలు పెళ్లి ఖర్చుల నిమిత్తం పెళ్లి కుమార్తె తల్లి ఖాతాకు సొమ్మును జమ చేస్తాము. ఈ కార్యక్రమాన్ని 'వైఎస్ఆర్ కళ్యాణ మస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా' పేరుతో ఈ పథకాన్ని 2022 అక్టోబర్ 1న ముఖ్యమంత్రి ప్రారంభించారు. పెళ్లి కుమార్తె, పెళ్లి కుమారుడు పదో తరగతి పాస్ అయి ఉండాలి. పెళ్లి కుమార్తెకు వివాహ వయస్సు 18, పెళ్లి కుమారునికి 21 సంవత్సవాలు నిండి ఉండాలి. ఎస్‌సి, ఎస్‌టిలకు రూ.లక్ష, ఎస్‌సి, ఎస్‌టిలు ఇంటర్ క్యాస్ట్ వివాహం చేసుకుంటే రూ. 1.20 లక్షలు, బిసిలకు రూ.50 వేలు, బిసి కులాలకు చెందిన వారు ఇంటర్ క్యాస్ట్ వివాహం చేసుకుంటే రూ.75 వేలు, మైనారిటీలకు, విభిన్న ప్రతిభావంతులకు రూ.లక్ష, రూ.1.50 లక్షలు, భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు రూ.40 వేలు లబ్ధి ఉంటుంది.

సొంత ఖర్చుతో పూడిక తీసుకుంటున్న రైతులు

పుష్కర కాలువలో ఇసుక మేటలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఇటీవల కురిసిన అరకొర వర్షాలకే వాలు తిమ్మాపురం నుంచి కొండపల్లి వెళ్లే రహదారిలో ఉన్న పుష్కరకాలవ ఇసుక మేటలు వేసింది. దీంతో పుష్కర కాలువ ద్వారా సాగునీరు అందక రైతులు అవస్థలు పడుతున్నారు. ఈ సందర్భంగా పుష్కర రైతులు పుట్టా సోమన్న చౌదరి, సాల్మన్ రాజు, కంటిపూడి విష్ణు, సత్యనారాయణ మాట్లాడారు. ఎర్రంపాలెం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా వాలుతిమ్మాపురం, రాయభూపాలపట్నం, కొండపల్లి, చినబ్రహ్మదేవం, మర్రిపూడికి సంబంధించి 13 కిలోమీటర్ల పొడవునా పుష్కరకాలువను నిర్మించారన్నారు. ఈ కాలువ నీటి ద్వారా మెట్ట రైతులు తమ పొలాల్లో పంటలు పండిస్తున్నారన్నారు. ఇటీవల కురిసిన అడపా తడపా వర్షాలకే వాలుతిమ్మాపురం, సూరంపాలెం మెట్టల నుండి కొట్టుకు వచ్చిన ఇసుక మేటలు వేయటంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికే రైతులు తమ సొంత సొమ్ముతో కొంతమేర ఇసుక మేటలను తొలగించారన్నారు. శనివారం కురిసిన వర్షానికి మళ్లీ కాలువ పూడుకు పోయిందన్నారు. ఈ గ్రామాల్లో 50 శాతం కూడా వరి నాట్లు పూర్తి కాలేదన్నారు.

మహేష్‌ను సత్కరిస్తున్న సభ్యులు

కవి మిరప మహేష్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-జగ్గంపేట

జగ్గంపేటకు చెందిన కవి మిరప మహేష్‌ను పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో ఘనంగా సన్మానించారు. అంబేద్కరిజంపై రాష్ట్రస్థాయి చర్చాగోష్టి ఆదివారం నిర్వహించారు. మిరప మహేష్ ఈ సభలో అతిథి ఉపన్యాసం చేశారు. అంబేద్కర్ సంస్కరణలు, సిద్ధాంతాలకు ప్రాధాన్యతనిస్తూ బౌద్ధ మార్గంలో ఉన్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం అనే అంశాలను అనుచరించి అంబేద్కర్ మార్గంలో దళిత బహుజన వర్గాలు రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేయాలన్నారు. దేవుడు కేంద్రంగా మనుషుల మధ్య చిచ్చులు పెడుతున్న మతాల స్థానంలో భౌద్ధమే శరణ్యమని తెలిపారు. సభ అనంతరం మిరప మహేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లుకు చెందిన ముడకల నాగేంద్ర ప్రసాద్, ముత్యాలరాజు, గోపాలరావు, సహజకవి మోకా రత్నరాజు, భేతాళ సూదర్శనరావు, శివాజీ, జైభీమ్ చంద్ర పాల్గొన్నారు.

యానాం వార్తలు

ప్రశాంతంగా ఎల్‌డిసి రాత పరీక్ష

ప్రజాశక్తి - యానాం

లోయర్ డివిజన్ క్లర్కు (ఎల్‌డిసి), స్టోర్ కీపర్ పోస్టుల భర్తీకి సంబంధించి యానాంలో ఆదివారం రాతపరీక్ష ప్రశాంతంగా జరిగింది. పుదుచ్చేరి వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 165 ఎల్‌డిసి, 55 స్టోర్ కీపర్ పోస్టుల భర్తీకి రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు యానాంలో 2825 మంది దరఖాస్తు చేయగా, 403 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదని అధికారులు తెలిపారు. స్థానికంగా 10 పరీక్షా కేంద్రాలలో పరీక్ష నిర్వహించారు. యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి మునుస్వామి ఆధ్వర్యంలో ఇన్విజిలేటర్లు, పరీక్ష నిమిత్తం పుదుచ్చేరి నుంచి యానాం వచ్చిన ప్రత్యేక అధికారులు పర్యవేక్షించారు. పుదుచ్చేరి వ్యాప్తంగా ఈ పరీక్షకు 46,904 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా యానాం, పుదుచ్చేరి, కారైకాల్, మాహేలో మొత్తంగా 137 కేంద్రాలను ఏర్పాటు చేశారు.


గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జనార్ధన్

పుస్తకాన్ని మించిన మార్గదర్శి లేదు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పుస్తకాన్ని మించిన మార్గదర్శి లేదని మధ్యప్రదేశ్ అడిషనల్ డిజిపి జి.జనార్ధన్ అన్నారు. ఆదివారం ఆయన నగరంలోని గాంధీభవన్‌న సందర్శించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ గాంధీభవన్ నిర్వహణ ఎంతో బాగుందని ప్రశంసించారు. తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉండడానికి ఎంతో కష్టపడ్డానని, జీవితంలో ఎదగడానికి క్రమశిక్షణ అవసరమని చెప్పారు. తాను చాలా చిన్న కుటుంబం నుంచి వచ్చానని, అవకాశాలని అనుకూలంగా మార్చుకుంటూ ఎదగాలని సూచించారు. పుస్తకాన్ని వదలకూడదని, పుస్తకం మనకెన్నో అందిస్తుందని చెప్పారు. గాంధీభవన్ అధ్యక్షులు ఎల్.గాంధీ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శి వక్కలంక రామకృష్ణ, అల్లూరి సురేంద్ర, రామకృష్ణ, దోసగిరిరావు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న మానవతా సభ్యులు

పక్షవాత బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళ్లపూడి

పక్షవాతంతో బాధపడుతూ రెండేళ్లుగా మంచానికే పరిమితమైన పెద్దేవం గ్రామానికి చెందిన బోడపాటి వెంకటరత్నంకు మండల మానవతా శాఖ రూ.5వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందించింది. కుటుంబ పోషణ, వైద్య ఖర్చుల కోసం బాధపడుతున్న విషయాన్ని మానవతా శాఖ తెలుసుకుని ఈ సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మానవతా శాఖ అధ్యక్షులు సాయన సుబ్బారావు, రీజనల్ చైర్మన్ వి.చంద్రయ్య, కార్యదర్శి టి.దోసెయ్య కోశాధికారి ఎవి.హనుమంతరావు, ఇసి సభ్యులు సనపల రాజశేఖర్, కన్వీనర్ జి.సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మారుమూల గ్రామీణ ప్రాంతంలో ఎల్‌వి ప్రసాద్ నేత్రాలయం స్థాపించి మెరుగైన వైద్య సేవలు అందించడమే అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. కపిలేశ్వరపురంలోని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్, గొడవర్తి సత్యనారాయణమూర్తి కంటి వైద్య కేంద్రంలో ఆదివారం 12వ వార్షికోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రి వైస్ ఛైర్మన్ డాక్టర్ రాజీవ్ రెడ్డి, సెకండరీ సెంటర్స్ హెడ్ జోజి ప్రసాద్ స్థానిక సెంటర్ హెడ్ వాసు బాబు తదితరులు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఐ కేర్ సెంటర్ డోనర్ గొడవర్తి సత్య నారాయణ మూర్తి , నాగమణి దంపతులను, కుమారుడు వీరభద్ర చౌదరీలను, అభినందించారు. 2011లో ప్రారంభమైన ఈ కేంద్రం అంచలంచెలుగా దినాభివద్ధి చెందుతూ అత్యాధునిక టెక్నాలజీతో ప్రతినిత్యం ఎందరికో వైద్య సేవలు అందిస్తున్న ఈ కేంద్రంలో ఈ ఏడాది జూలై వరకు 12,500 మందికినేత్ర వైద్య సేవలు, 1,350 మందికి కేటరాక్ట్ చికిత్సలు, అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే వచ్చే ఏడాది 1,850 మందికి కేటరాక్ట్ చికిత్సలు అందించాలన్న లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ ,ఆసుపత్రి వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేత్ర వైద్యాలయంలో జరిగిన కేక్ కటింగ్ లో పాల్గొన్న ఆసుపత్రి నిర్వాహకులు

'తాపేశ్వరం' రోడ్డు పూర్తి చేసే వరకూ పోరాటం

ప్రజాశక్తి-మండపేట

అధ్వానంగా మారి ప్రమాదాలకు నెలవుగా ఉన్న తాపేశ్వరం – ద్వారపూడి రోడ్డు పూర్తి చేసేవరకూ పోరాటం తప్పదని జెఎసి నాయకులు అన్నారు. ఆదివారం మండలంలోని ఇప్పనపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన జెఎసి సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ మండపేట ద్వారపూడి రోడ్డు పనులు సగంలో నిలిచిపోవడంతో ప్రయాణికులు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ రోడ్డు నిర్మాణంలో ప్రభుత్వ అలసత్వం వాహనదారుల పాలిట శాపంగా మారిందన్నారు. ఈ రోడ్డు పై రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు, వాహనదారులు రోడ్డుకు రెండు పక్కల వున్న గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నప్పటికి అధికారులకు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అనేకమంది వాహనదారులు ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రజల శ్రేయస్సును దష్టిలో వుంచుకొని రోడ్డు అభివద్ధి పనులు పూర్తి చేయకుంటే వ్యాపారులు, ప్రజలు, ప్రజా సంఘాల నాయకులతో కలసి దశలవారీగా ఉద్యమం చేస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల, పార్టీల నాయకులు

సిఐగా రాముకు ఉద్యోగోన్నతి

అభినందనలు తెలిపిన మొగలికుదురు గ్రామస్తులు

ప్రజాశక్తి -మామిడికుదురు

మొగలికుదురు కి చెందిన సాల లక్ష్మి సోమేశ్వర రావు (రాము) కు విజయవాడ డివిజన్ సిఐ గా ఉద్యోగోన్నతి రావడం పై ఆదివారం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మొగలికుదురు లోని ఆయన స్వగహం వద్ద పండగ వాతావరణం నెలకొంది. నందిగాం టౌన్ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన ఆయన ఉద్యోగోన్నతితో సిఐగా బాధ్యతలు తీసుకోనున్నారు. రాముకు కతజ్ఞతలు తెలుపుతూ తాటిపాక, మొగలికుదురు కూడలిలో ఆయన అభిమానులు, స్థానికులు భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రాము దంపతులను బంధు మిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు మల్లవరపు మధు బాబు, మట్ట రవి, దొంగ రవి చంద్ర, ఘంటా ప్రశాంత బాబు, తోలేటి సత్యనారాయణ పూల మాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

రామును సత్కరిస్తున్న స్నేహితులు

న్యాయవాది అంబేద్కర్ చిత్రపటానికి నాయకుల నివాళి

న్యాయవాది పెట్టా అంబేద్కర్‌కి ఘన నివాళి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

పెట్టా అంబేద్కర్ 3వ వర్ధంతి కార్యక్రమం మట్టా వెంకట్రావు అధ్యక్షతన ఆదివారం ఈదరపల్లి లో జరిగింది. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెట్టా అంబేద్కర్ సేవలను పలువురు కొనియాడారు. బుద్ధిష్ట్‌గా, అంబేద్కర్ సిద్ధాంతాలను అనుచరించేవారుగా ఉండేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరమట రాంప్రసాద్, అయినవిల్లి జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, జిల్లా శ్రీనివాసరావు, నేరేడుమిల్లి సత్యనారాయణ, పోతుల సుభాష్ చంద్రబోస్, గూటం సాయి, జె.రాజ్ కుమార్, గోసంగి బంగార్రాజు, గెడ్డం ప్రదీప్, జె.భీమారావు, బూల విజయ్, డి.రాజారావు, రొక్కాల శ్రీనివాసరావు, కుసుమ శ్రీనివాసరావు, బాలకష్ణ, బీర రవికుమార్,మంగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

29న మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 29వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని మునిసిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ఆదివారం తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు విధిగా హాజరుకావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో చర్చించబోయే అంశాల అజెండాను విడుదలచేసారు.

ప్రమాదాలకు నిలయంగా రహదారులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామం నుంచి రామచంద్రపురం వెళ్లే మెయిన్ రోడ్ ఐదేళ్లుగా పాడై అభివద్ధికి నోచుకోకుండా ప్రమాదకరంగా ఉంది. రూ.15 కోట్లు మంజూరైన ఈ రోడ్డు భారీ గోతులు ఏర్పడి పలు ప్రమాదాలకు నిలయంగా మారింది. ద్రాక్షారం నుంచి యానాం వరకు 27 కిలోమీటర్లు ఉన్న ఈ మెయిన్ రోడ్డు రామచంద్రపురం ద్రాక్షారామ యానాం వరకు నిత్యం రద్దీగా ఉంటుంది. వర్షం వస్తే రామచంద్రపురం బీర్ ఫ్యాక్టరీ వద్ద నుంచి తాళ్లపాలెం, జగన్నాయకులు పాలెం, గున్నయ్య తూము నుంచి హై స్కూల్ వరకు, అన్నాయి పేట నుంచి వేగాయమ్మపేట వరకు, ఎర్ర పోతవరం నుంచి బాలాంతరం వరకు, అదేవిధంగా కోలంక నుంచి ఇంజరం వరకు రోడ్డు బాగా పడి గోతులు ఏర్పాడ్డాయి. వర్షం వస్తే ఈ రోడ్డులో గోతుల్లో నీరు నిండిపోయి పలు ప్రమాదాలు చేసుకుంటున్నాయి ఈ రోడ్డు పనులు ఐదు నెలల క్రితమే ప్రారంభించిన నేటికీ అమల్లోకి రాకపోవడం విశేషం. ముగ్గురు నాయకులు ఉన్న ఈ మెయిన్ రోడ్డు పట్టించుకోనే నాధుడే లేడా అని ద్రాక్షారామ పరిసర ప్రాంతాల గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ రామచంద్రపురం లోనే ఉంటుండగా, వెంకటాయపాలెం గ్రామానికి చెందిన ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఈ నియోజకవర్గంలోనే ఉన్న హసన్ బాద గ్రామానికి చెందిన ఎంపీ సుభాష్ చంద్రబోస్ ఈ ముగ్గురు నాయకులు నియోజకవర్గంలో ఉన్న ఈ రోడ్లు దుస్థితిపై ప్రజలు ప్రయాణికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

దీనిపై రహదారి భవనాల శాఖ అధికారులు నాయకులు స్పందించి చెరువులను తలపిస్తున్న ఈ రోడ్లకు గోతులు పూడ్చి అభివృద్ధి పనులు చేపట్టాలని ద్రాక్షారమ పరిసర ప్రాంతాల ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

చెరువులను తలపిస్తున్న ద్రాక్షారామ-రామచంద్రపురం మెయిన్ రోడ్డు

ఆదివారపుపేట వెల్ల మెయిన్ రోడ్డు

CHANGE OF NAME

I, SATYA SAI GANESH YERRAMSETTI, S/o. Varaha Mani Sekhar, R/o. D.No. 18-202/b, 3rd Street, Agraharam, Dowleswaram, Rajamahendra varam Rural, E.G.Dist., A.P. have changed My Mother's and My Father's Names **VIMALA YERARAMSETTI** and **VARAHA MANI SEKHAR YERARAMSETTI (Old Names)** to **VIMALA YERRAMSETTI** and **VARAHA MANI SEKHAR YERRAMSETTI (New Names).** Hence after all my documents and correspondence will be continued with My Mother's New Name **VIMALA YERRAMSETTI** and My Father's New Name **VARAHA MANI SEKHAR YERRAMSETTI.**

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 36/2021

బిట్వీన్:
వాడ్రేవు సీతారామాంజనేయ ప్రసాద్ ...వాది
మరియు
గిడుగు అనంతలక్ష్మి మరియు 2 అదర్స్ ...ప్రతివాదులు
2) గిడుగు శివ లక్ష్మి బాల విజయ ప్రశాంతి, తండ్రి: లేటు నాగేశ్వరరావు, భర్త: వేణుమాధవ, డో.నెం. 4–150, గిడుగు వారి పాలెం, మొండెపులంక, పి.గన్నవరం మండలం.
3) గిడుగు దేవి రమామణి, తండ్రి: లేటు నాగేశ్వరరావు, డో.నెం. 4–150, గిడుగు వారి పాలెం, మొండెపులంక, పి.గన్నవరం మండలం.
...2, 3 ప్రతివాదులు

ఈ నెంబరులో వాది, చనిపోయిన మీ తండ్రి లేటు గిడుగు నాగేశ్వరరావు గారి నుండి తనకు రావలసిన ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం ఆయన యొక్క వారసులైన మీపై, మీ తల్లి గారి పై దాఖలు చేసిన పై నెంబరు దావాలో మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించిననూ తీసుకోనందున కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు ఆర్డరు వేసినారు. సదరు దావా వాయిదా **ది.05-09-2023 అయి ఉన్నది. కావున సదరు తేదీని పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో** పిటీషను పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ ఎన్.వి.కె.శర్మ
అడ్వకేట్, అమలాపురం.
సెల్: 98491 42007